వాడవాడలా మేడే వేడుకలు

విశాలాంధ్ర - అమలాపురం : మేడే సందర్భంగా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అన్ని మండలాలలో సీపీఐ, ఏఐటీయుసి పలు కార్మిక సంఘాలు, ఆటో స్టాండ్లలో, పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. వాడవాడలా అరుణ పతకాలు రెపరెపలాడాయి. అమలాపురం పట్టణంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కె. సత్తిబాబు నాయకత్వంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 15 సెంటర్లో జెండావిష్కరణ జరిగాయి. అమలాపురం శుభ కలశం సెంటర్లో జెండావిష్కరణకు రవాణా అధికారి అశోక్ ప్రతాప్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. జెండావిష్కరణ చేసి కార్మికులను ఉద్దేశించి మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు వాసంశెట్టి సత్తిరాజు, సిపిఐ కార్యదర్శి కే సత్తిబాబు, బొలిశెట్టి శంకర్, ఆర్టీసీ చిరంజీవి, వి వెంకటేష్, బొక్కా నాని, ఆర్ ప్రసాద్, వి శ్రీనివాసరావు, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ సుబ్బారావు, నెల్లి వెంకటేశ్వర రావు, గొల్లపల్లి ప్రసాద్, రావూరి రాంబాబు, జట్లు సంఘం కొరసా నాగేశ్వరరావు,ఇతర కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అమలాపురంలో మేడే వేడుకలు : మేడే కార్మిక దినోత్సవం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. తొలుత స్వాతంత్ర్య సమర యోధుడు, సిపిఐ ఉద్యమ నేత కామ్రేడ్ చింతపల్లి కృష్ణమూర్తి స్మారక స్థూపం వద్ద కురచ నాగేశ్వరరావు, 27వ వార్డులో కార్మిక స్తూపం వద్ద మునిసిపల్ వర్కు యూనియన్ జిల్లా కార్యదర్శి నిమ్మకాయల శ్రీనివాసరావు, ఎపిపిటిడి బస్ డిపో వద్ద యూనియన్ అధ్యక్షుడు పి.రమణ. డిపో కార్యదర్శి గణేష్, ఆంధ్ర ఆటోవాలా జిల్లా కార్మిక సంఘం నేతృత్వంలో శుభకలశం సెంటర్లో జిల్లా రవాణా శాఖ అధికారి డిఎ ప్రతాప్‌రావు కార్మిక పతాకాన్ని ఎగురవేసి కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి కె. సత్తిబాబు, ఎఐటియూసి జిల్లా కన్వీనర్ వాసంశెట్టి సత్తి రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు బొలిశెట్టి గౌరీ శంకర్, జిల్లా కో కన్వీనర్ అమరావతి జేఏసీ కన్వనరు గిడ్ల చిరంజీవి, నంద్యాల రామచంద్రరావు ఆంధ్ర ఆటో వాలా జిల్లా అధ్యక్ష-ప్రధాన కార్యదర్శులు వాసంశెట్టి సత్తిరాజు, ఊటాల వెంకటేష్, వాసం శెట్టి శ్రీనివాసరావు, మట్టపర్తి నారాయణ, బొక్కా నాని, బొక్కా మంగరాజు, రాయుడు ప్రసాదు, బొమ్మి ఫణీంద్ర, నెల్లి వెంకటేశ్వరరావు, మోకా శ్రీనివాసరావు, యూనిట్ అధ్యక్షులు ఖండవల్లి ఏలియా, కార్యదర్శి సత్యనారాయణ, అంబాజీపేట ఆటో పాయింట్‌లో వాసంశెట్టి సత్తి రాజు, జడ్. పి హైస్కూల్ వద్ద రాయుడు ప్రసాదు, జ్యోతిబాపూలే సెంటర్ వద్ద శ్రీ నివాస్, వెంకటేష్‌లు అరుణ పతాకాలు ఎగురవేశారు. ప్రభుత్వం ఆసుపత్రి వద్ద ఆసుపత్రి సూపరింటెండెంట్ నడిపూడి కాలువగట్టున టాటా మేజిక్ యూనియన్ ఎఐటియూసి పతాకాలు ఎగురవేశారు. కృష్ణ మూర్తి స్తూపం వద్ద నుంచి ప్రదర్శనగా బయలుదేరి గడియారం స్తంభం సెంటర్లో మునిసిపల్ వేదిక వద్ద బహిరంగ సభ నిర్వహించారు.

కాకినాడలో: ప్రపంచ కార్మికుల దినోత్సవం 'మేడే' సందర్భంగా కాకినాడలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ అనుబంధ ప్రజా సంఘాల జెండా ఆవిష్కరణలు సోమవారం తెల్లవారుజాము నుండే చేశారు. కాకినాడలో స్థానిక వీర్ కమల్ థియేటర్ వద్ద ఏఐటీయూసీ నగర కార్యదర్శి టి అన్నవరం అధ్యక్షతన ది కాకినాడ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన జెండా ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ఏఐటియుసి జండాను తోకల ప్రసాద్ ఆవిష్కరణ చేశారు. అనంతరం అన్ని ప్రాంతాల్లో కేకలు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మిక దినోత్సవం ఏ ఒక్క దేశానికి, ఒక రాష్ట్రానికి ముడి పెట్టలేమని, ఇది 1886లో షికాగోలోని హే మార్కెట్లోలో జరిగిన ప్రదర్శన కారణంగా మేడేకి పునాది వేసిందని అన్నారు. కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం గురించి వివరించారు. కాకినాడలో ఎస్ అచ్యుతాపురం, జన చైతన్య కాలనీ, గోకులం, ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్, జిజిహెచ్ సెక్యూరిటీ గార్డ్స్, నడకుదురు, దుమ్ములపేట, ఆర్టీసీ అద్దె బస్సుల డ్రైవర్స్, ఏపీఎస్పీ, సివిల్ సప్లై హమాలి వర్కర్స్ పోర్ట్, తిమ్మాపురం తదితర ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణలు ఘనంగా జరిగాయని ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమార్, వెంకన్న బాబు, లోతు, లక్ష్మణ్, అప్పన్న, స్వామి బాబు, మోహన్, రామయ్య, అప్పయ్య మంత్ర, అప్పన్న, ముమ్మిడి బాబ్జి, అర్జున్ రావు, వాసు, రాజు, కసిరెడ్డి వీర్రాజు, పద్మనాభం, వీరబాబు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సామర్లకోటలో : సామర్లకోటలో భారీ వర్షం సైతం లెక్కచేయకుండా పలుచోట్ల ఎర్రజెండా లను ఆవిష్కరించారు. ముందుగా బల మార్కెట్లోనూ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆఫీస్ వద్ద సిపిఐ పట్టణ కార్యదర్శి పెద్దిరెడ్డి సత్యనారాయణ అరుణ పతాకాన్ని ఎగురవేసి కార్మికుల ఉద్దేశించి మాట్లాడారు. స్టేషన్ సెంటర్ వరకు వర్షంలోనే ర్యాలీ నిర్వహించారు. అనంతరం గూడ్స్ షెడ్ వద్ద కార్మికుల ఏర్పాటు చేసిన జెండాను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. అనంతరం పెద్ద ఏరు వద్ద గల అమరవీరులు కామ్రేడ్ చింతం సత్యనారాయణ దాసు, పెన్మత్సే అనంతం స్థూపం వద్ద జిల్లా సిపిఐ కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. అనంతరం లారీ స్టాండ్ వద్ద బోడకొండ జెండా ఆవిష్కరించి కార్మికుల ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి కళాకారులు మడగల రమణ, పెదిరెడ్ల అర్జున్ రావు, సప్త సూరిబాబు, సుఖపట్ల గురయ్యా, వడ్రంగిపని వారి సంఘం అధ్యక్షులు సత్యనారాయణ, గూడ్స్ షెడ్డు కార్మిక సంఘం నాయకుడు పితా సాయిబాబా, మున్సిపల్ కార్మికులు భారీగా పాల్గొన్నారు.

అంబాజీపేటలో : మండలంలో మేడే దినోత్సవం సందర్భంగా సోమవారం గ్రామాలన్నీ ఎర్ర జెండాలతో ఎరుపెక్కాయి. అంబాజీపేట సెంటర్లో సీపీఐ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శి పితాని ఆనందరావు సీపీఐ జెండాను ఆవిష్కరించారు. తరువాత కీ.శే. నేలపూడి సూరన్న స్వగృహం వద్ద సీపీఐ జెండాను ఆవిష్కరించారు. పితాని ఆనందరావు స్వగృహం వద్ద కూడా సిపిఐ జెండా ఆవిష్కరణ జరిగింది. అనంతరం సిపిఐ, సిపిఎం పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, సిఐటీయు, ఏఐటియుసి అనుబంధ సంఘాల నాయకులు, కార్పెంటర్ల సంఘం, ఎలక్ట్రికల్ సంఘం, ఆశా వర్కర్లు, ఆటో యూనియన్ సంఘాల కార్మి కులు, భవన నిర్మాణ సంఘ కార్మికులు కలిసి అంబాజీపేట నాలుగు రోడ్ల కూడలిలో ఎర్ర జెండాలు చేతపూని, కార్మికుల ఐక్యతా వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కార్మికుల త్యాగం నుంచి పుట్టిన దినం మేడే అన్నారు.

కాకినాడ రమణయ్యపేటలో : రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రంథాలయ విశ్రాంతి ఉద్యోగి చింతపల్లి సుబ్బారావు కార్మిక జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే కార్మికుల బలిదానాన్ని స్మరిస్తూ వారి పోరాట పటిమకు గాను ప్రతి ఏడాది మే 1న కార్మిక దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. 1923 నుండి మన దేశంలో మే డేను పాటిస్తున్నామని జనార్ధన్ తెలిపారు. అనంతరం మహిళా కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, ఎస్. నగేష్, రాజా, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గొల్లప్రోలులో : గొల్లప్రోలు పట్టణంలోని బస్టాండ్ వద్ద గల రామచంద్ర బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ మొగలి వరప్రసాద్ స్థానిక బస్టాండ్ వద్ద, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కేశవరపు అప్పలరాజు స్థానిక ఎఐటియూసి కార్యాలయం దగ్గర కార్మిక జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎఐటియుసి మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి గంపా లోవరత్నం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు అమరులైన కార్మిక నాయకులకు నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక చట్టాలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మన హక్కులను సాధించుకునేందుకు కలసికట్టుగా పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సభ్యులు, ఎఐటియుసి సభ్యులు పాల్గొన్నారు.

రామచంద్రాపురంలో : 137వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవ సందర్భంగా రామచంద్రపురంలో వివిధ ప్రాంతాల్లో ఏఐటియుసి జండాలను కార్మికుల నాయకులు ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయం దగ్గర ఏఐటియుసి జెండాను సమాచార ప్రసార శాఖ మంత్రి చెల్లిబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ మేడే జెండా ఎగురవేశారు. అనంతరం కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఎందరో కార్మికుల త్యాగాలకు ప్రతిరూపం మేడే అని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ వర్కర్స్ కాలనీలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వి. గోపాలరావు, బీర్ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ దగ్గర యూనియన్ అధ్యక్షులు తోట సూరిబాబు, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ దగ్గర యూనియన్ కార్యదర్శి వివిఎల్ నారాయణ, లారీ మోటార్ వర్కర్స్ యూనియన్ దగ్గర జి. చక్రవర్తి, మినీ గూడ్స్ వ్యాన్ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ దగ్గర ఏఐటీయూసీ నాయకులు వి. గోపాలరావు, డాక్టర్ చెలికాని రామారావు, సిపిఐ జెండాను గొర్రెల రాము ఎగురవేశారు. మార్కెట్లో జట్లు సంఘం వర్కర్స్ యూనియన్ దగ్గర ఆ యూనియన్ నాయకులు ఏఐటీయూసీ జండాను ఎగురవేశారు. జెండాల దగ్గర సీనియర్ మున్సిపల్ నాయకులు వి.రాజు, ఎస్.వెంకటేష్ లకు శాలువాలు కప్పి గౌరవించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాధం శెట్టి శ్రీదేవి, శ్రీధర్, ఏఐటీయూసీ నాయకులు జి. రాజు, ఎన్.అప్పారావు, ఎస్. సుధా, ఎ. మాచర్ల రావ్, ప్రజానాట్యమండలి కార్యదర్శి ఎం. ప్రేమానందం, మహమ్మద్ గౌస్, వి రాజా చక్రధర్‌రావు, అధిక సంఖ్యలో ఏఐటీయూసీ కార్యకర్తలు, సిపిఐ కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

రాజోలులో : ప్రపంచ కార్మికుల పర్వదినమైన మే డేను సోమవారం నియోజకవర్గ వ్యాప్తంగా సిపిఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో వాడవాడలా అత్యంత ఉత్సాహపూరిత వాతావణంలో నిర్వహించారు. మలికిపురం మండలంలోని దిండి అమరవీరుల స్తూపంపై సిపిఐ రాజోలు నియోజకవర్గం కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. రామరాజులంక, మలికిపురం, లక్కవరం, గోడపల్లి గ్రామాలలో సిపిఐ ఆధ్వర్యంలో మేడేను నిర్వహించారు. మలికిపురంలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మలికిపురం మండల సిపిఐ కార్యదర్శి దేవ సురేష్ బాబు మేడ్చల్ సత్యనారాయణ, దేవ నాగభూషణం, బత్తుల రవి ప్రసాద్, దేవరాజు బాబు, పుల్లెల ఆనంద్, ఏఐవైఎఫ్ కన్వీనర్ వై వెంకట్, ఉండ్రు శ్రీను తదితరులు పాల్గొన్నారు. శివకోడు లాక్ సెంటర్లో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగింది. సిపిఐ జెండాను సీనియర్ రామారావు ఆవిష్కరించారు. రాజోలు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఏఐటీయూసీ జెండాను డాక్టర్ రాఘవేంద్ర సాయి ఆవిష్కరించారు.

తాటిపాకలో : కార్మిక శక్తి పెయింటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడేను ఘనంగా నిర్వహించారు. మాంటిసోరి కాన్వెంట్ నుండి తాటిపాక సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి ఎఐటియుసి కార్మిక పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో సిపిఐ రాజోలు నియోజకవర్గ కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్ ప్రధాన వక్తగా పాల్గొని మాట్లాడుతూ కార్మికులు సుదీర్ఘకాలం పోరాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని అన్నారు.

సఖినేటిపల్లిలో : మండలంలోని కేశవదాసు పాలెంలో సిపిఐ నాయకుడు జిల్లెల దానియేలు, కాలవ మొగ సెంటర్ యెనుముల సత్యనారాయణ, అంతర్వేది కర్రలో చెల్లుబోయిన గంగిశెట్టి, దండుపుంత చెల్లుబోయిన వెంకటశెట్టి, ప్రకాష్ నగర్ జంపన నాని సిపిఐ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి చెల్లుబోయిన తాతారావు, సీనియర్ నాయకులు జంపన ప్రసాదరావు, చప్పిడి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రావులపాలెంలో : రావులపాలెంలో మేడే ఉత్సవాలు సీపీఐ మండల కార్యదర్శి కర్రి రామిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆర్టీసి కార్మికులు జట్లు సంఘం, ఝాన్సీ లక్ష్మీబాయి మహిళా సంఘం తదితర కార్మికులు మార్కెట్ రోడ్డు, జాతీయ రహదారి పై ఏఐటీయూసి కార్యాలయం మార్కెట్ సెంటర్‌లో పెద్ద ఆంజనేయ స్వామి గుడి అరిటి మార్కెట్ యార్డు వద్ద, ఎల్ఐసి కార్యాలయం వద్ద అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద పతాక ఆవిష్కరణ చేశారు. ఝాన్సీ లక్ష్మీబాయి మహిళ సంఘం అధ్యక్షులు కర్రీ రోజా, ఆలుగొలు సత్యవతి, గంగా భవాని, గొలుగురి కృష్ణ రెడ్డి, కర్రి సత్య నారాయణ రెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.

నిడదవోలులో : ఎందరో కార్మికుల త్యాగ ఫలితమే మేడే అని, ప్రాణాలర్పించి సాధించు కున్న కార్మిక హక్కులకు భంగం వాటిల్లితే సహించేది లేదని ఎ.ఐ.టి.యు.సి. జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖా భాస్కరరావు అన్నారు.ప్రపంచ కార్మిక దినోత్సవం 137 వ మేడే వేడుకను సి.పి.ఐ,ఎ.ఐ.టి.యుసి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిడదవోలు రైల్వేస్టేషన్ నుండి ప్రారంభమైన కార్మికుల భారీ ప్రదర్శనలో రెడ్‌షర్ట్ వాలంటీర్లు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచారు. ప్రదర్శనలో రైస్ మిల్లు వర్కర్స్ యూనియన్, వెంకటేశ్వర జట్టు కార్మిక సంఘం , మున్సిపల్ పర్మినెంటు వర్కర్స్ యూనియన్, మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, మున్సిపల్ హెడ్ ట్యాంకు వర్కర్స్ యూనియన్ , గూడ్స్ షెడ్ హమాలీ వర్కర్స్ యూనియన్, ఆర్.టి.సి.ఎంప్లాయిస్ యూనియన్ , ఆర్.ఎం.ఎస్.వర్కర్స్ యూనియన్,కార్పెంటర్ వర్కర్స్ యూనియన్, జైహింద్ ఫిషర్ మెన్ కోఅపరేటివ్ సంక్షేమ సంఘం,కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం స్థానిక రైస్ మిల్లర్స్ అసోషియేషన్ హాలులో జరిగిన సభకు సి.పి.ఐ.నిడదవోలు నియోజకవర్గ కార్యదర్శి మాముదూరి నాగేంద్రవర ప్రసాద్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఎ.ఐ.టి.యు.సి.జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖా భాస్కరరావు మాట్లాడుతూ కార్మికహక్కుల పరిరక్షణకు,రాజ్యాంగ పరిరక్షణకు దేశాన్ని మతోన్మాద శక్తుల బారి నుండి కాపాడుకోవడానికి నరేంద్ర మోదీ ని గద్దె దింపడమే కార్మిక వర్గాలకు ముందున్న లక్ష్యమని అన్నారు. సభలో విశ్రాంత ఆర్.టి.సి. ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎ.నరసింహారావు, బ్యాంకు ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రాంబిల్లి రాజు, ప్రసంగించారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి క్రొవ్విడి నాగరాజు,గన్నాబత్తుల సత్యనారాయణ, మెయిలి శ్రీను, రామిశెట్టి సత్తిబాబు,బీజా అప్పారావు,రేపల్లి సత్యనారాయణ, పోలమూరి రామాంజ నేయులు, కోసూరి శ్రీను, మామిడి సన్యాసిరావు, రొంగల శ్రీను, బొచ్చా ముద్దు కృష్ణ, కాకిరాజు,బందారు రాంబాబు, తూరుగోపు నాగేశ్వరరావు,పెంటపాటి వెంకట్రావు, బద్దిసూరిబాబు, వెంకటేశులు, లోవరాజు, పోలమాటి తాతబ్బాయి, గాడిరవి, ఖండవల్లి మాణిక్యం,క్రొవ్విడి హనుమంతరావు, చిడగం శ్రీనివాసరావు,మరపట్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలమూరులో : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రమైన ఆలమూరు గ్రామంలో, మండపేట నియోజకవర్గం, మండపేట టౌన్‌లో ఘనంగా మేడే దినోత్సవ వేడుక నిర్వహించారు. ఏఐటీయూసీ, సీఐటీయూ జెండాలు ఆవిష్కరించారు. అనంతరం 150 మందికి పైగా కార్మికులు ర్యాలీగా మండపేట టౌన్ హాల్ వరకు చేరుకొని సభ నిర్వహించారు. ముందుగా సీపీఐ అమర వీరులు మాజీ ఎమ్మెల్యే పాలచర్ల పనస రామన్న,తోరాటి లక్ష్మణ మూర్తి,జిడ్డు సూర్యనారాయణ

చిత్రపటాలకు అన్ని ప్రజా సంఘాల నాయకులు నివాళులు అర్పించారు. ఈ సభలో సీపీఐ సీనియర్ నాయకులు శతాధిక వృద్ధుడు, కమ్యూనిస్ట్ పోరాట యోధుడు ఏడిద లక్ష్మణస్వామిని ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం సీపీఐ నాయకులు వి శామ్యూల్ మాట్లాడుతూ పనస రామన్న,సూర్యనారాయణ, లక్ష్మణమూర్తి వీరి ముగ్గురితో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కె రామకృష్ణ, జె ఏసురాజు, జి ఆనంద్, జి రవికుమార్, యాకోబు, సిహెచ్ ప్రసాద్, నాగేశ్వరరావు, జోజి బాబు, జయరాజు, ఏడిద లక్ష్మణ స్వామి కుమార్తె సావిత్రి, కుమారుడు సత్తిబాబు, సీఐటీయూ నాయకులు కె కృష్ణవేణి, నరేంద్ర, ప్రజా సంఘాలు, ఆలమూరు మండల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దేవరపల్లిలో: 137 వ ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఆచంట సత్యనారాయణ మండలంలోని చిన్నాయిగూడెం లో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టేకుమూడి చక్రయ్య, రాము, కాశిం, సకినాల బాబి, కిషోర్, కిరణ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరంలో : ముమ్మిడివరం సిపిఐ కార్యాలయం వద్ద వనచర్ల విజయ్ కుమార్ అధ్యక్షతన మేడే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ కార్మికులంతా ఏకమై హక్కుల కోసం పోరాడాలని తెలిపారు. చికాగోలో లక్షలాది మంది కార్మికులు పని గంటల కోసం జరిపిన పోరాటంలో తమ రక్తాన్ని చిందించిన రోజుగా మేడే జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో శీలం వెంకటేష్, కాకి రాంబాబు, పలివెల రాంబాబు, తలుపులమ్మ, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

రైలు ప్రమాదంలో మెర్లపాలెం యువకుడి మృతి

విశాలాంధ్ర - ఆత్రేయపురం : నెల్లూరు సమీపంలో శనివారం రాత్రి జరిగిన రైలు ప్రమాదంలో మెర్లపాలెం గ్రామానికి చెందిన యువకుడు గోపా మహేష్ (28) మృతిచెందాడు. గ్రామంలో విషాద ఛాయలు అలము కున్నాయి. కుటుంబంతో కలిసి తిరుపతి దర్శనం చేసుకొని తిరుగు ప్రయాణంలో వస్తుండగా ప్రమాదవ శాత్తు రైలు నుంచి జారిపడడంతో ఈ ప్రమాదం జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రైల్వే పోలీసులు మృతదేహానికి పోస్టు మార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అందజేయడంతో ఆదివారం రాత్రి గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

ధాన్యం సేకరణలో రైతులకు అగచాట్లు

విశాలాంధ్ర - కొత్తపేట : అస్తవ్యస్త ప్రభుత్వ విధానంతో రైతులు నష్టపోతున్నారు. రబీ ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం అనుసరిస్తున్న పనికిమాలిన విధానాలతో రైతన్నలు నానా అగచాట్లు పడుతున్నారు. రైతులను ఆదుకోవాలని కోరుతూ రాష్ట్ర టీడీపి ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు పిలుపుమేరకు స్థానిక సొసైటీ కార్యాలయంలో రైతు భరోసా అధికారికి కొత్తపేట తెలుగుదేశం పార్టీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం రైస్ మిల్లర్లతో కుమ్మక్కై రైతుల నడ్డి విరుస్తుదని, గత తెదేపా ప్రభుత్వ హయాంలో ధాన్యం సేకరణ విధానంలో 25 శాతం వరకు విరిగిన ధాన్యాన్ని, నూక శాతాన్ని ప్రభుత్వం భరించేదని ఇప్పుడు వైకాపా ప్రభుత్వ హయాంలో అది కేవలం 15 శాతానికి పరిమితమైందని రబీ ధాన్యం సేకరణలో ఐదు శాతం కటింగ్ మిల్లర్లకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడం ద్వారా అన్నదాతలను నిండా ముంచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీను, ముత్యాల బాబ్జి, బూసి జయలక్ష్మి భాస్కరరావు,గుబ్బల మూర్తి, పల్లి ఏసు, గనిశెట్టి వీరేష్ చోడపనీడి భాస్కరరావు, కాశి ధనరాజు, బూసి విష్ణు, కముజు శ్రీను, గనిశెట్టి రమేష్, మంతెన సాయి, టీ రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందించిన సర్పంచ్

విశాలాంధ్ర - శంఖవరం : నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పథకంలో ఉత్తీర్ణురాలైన విద్యార్థినిని మండపం గ్రామ సర్పంచ్ కూనిశెట్టి మాణిక్యం అభినందించారు. శంఖవరం మండలం మండపం జిల్లా పరిషత్ హైస్కూల్లో సోమవారం విద్యార్థుల తల్లిదండ్రులతో సర్పంచ్ మాణి క్యం ప్రధానోపాధ్యాయులు సురేష్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. హైస్కూల్లో రెండో విడత జరుగుతున్న నాడు నేడు పనులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలను తెలియజేశారు. ఈ సమావేశంలో విద్యార్థిని కాశంశెట్టి దేవి తల్లిదండ్రులను విద్యార్థినిని శాలువాతో సన్మానించారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

అప్పారావు, వాసు అక్రమ అరెస్టుకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఖండన

విశాలాంధ్ర-రాజమండ్రి : టీడీపీ నాయకులు ఆదిరెడ్డి అప్పారావు , వాసులను వైసీపీ ప్రభుత్వం కక్షపూరితంగా అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తీవ్రంగా ఖండించారు. సోమవారం ఆదిరెడ్డి నివాసానికి వెళ్లి ఎం.ఎల్.ఏ భవాని, టీడీపీ పార్లమెంట్ నాయకుడు, ఎంపీ రామ్ మోహన్ నాయుడు కు ధైర్యం చెప్పారు. సీపీఐ అండగా ఉంటుందని భరోసా నిచ్చారు. వైసీపీ రాజకీయంగా దిగజారిందని, ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని రామకృష్ణ అన్నారు. మాజీ ఎమ్మెల్యే వి. కొండబాబు , సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ , సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు , ప్రముఖ న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు, రెడ్డి మణి తదితరులు ఈ కార్యక్రమంలో వున్నారు.

స్పందనకు 102 అర్జీలు

విశాలాంధ్ర - కాకినాడ : రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం స్పందనలో అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయ స్పందన సమావేశ మందిరంలో జిల్లాస్థాయి స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు ఎస్. ఇలక్కియ..డీఆర్వో కె.శ్రీధర్‌రెడ్డి, జెడ్పీ సీఈవో ఎన్.వి.వి.సత్యనారాయణ, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎస్.వీ.ఎస్.సుబ్బలక్ష్మి, కెఎస్ఈజెడ్ ప్రత్యేక డిప్యూటీ కలెక్టరు కె.మనోరమలతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి మొత్తం-102 అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్‌లో స్పందన

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించారు. అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావుతో పాటు వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వినతులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అక్కడే ఉన్న ఆయా విభాగాధిపతులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ, కార్యదర్శి ఎం. ఏసుబాబు. డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, ఆరోగ్యాధికారి డాక్టర్ పృథ్వి చరణ్, మేనేజర్ కర్రి సత్యనారాయణ, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

న్యాయవిజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారు, కార్మిక శాఖ వారి సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం స్థానిక విక్రమ హాల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రత్యూష కుమారి కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మికులు వారి హక్కులు మరియు సంక్షేమం కోసం చేయబడ్డ చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని న్యాయమూర్తి అన్నారు. ఈ సదస్సులో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ బి.ఎస్.ఎం. వల్లి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో కార్మికులది కీలక పాత్ర అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ అధికారులు, గోదావరి ఎలెక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ సభ్యులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

వాడవాడల ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవలు

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం పడమర ఖండ్రిక సచివాలయం పరిధిలోని వినాయకుని గుడి వద్ద అంగర పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ పిఎస్ఎస్ డి రత్న కుమారి, కపిలేశ్వరపురం-1 సచివాలయం పరిధిలోని రామకృష్ణ నగర్‌లోని ఐకెపి బిల్డింగ్ నందు డాక్టర్ జె.అనూజ ప్రియాంక ఆధ్వర్యంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వైద్యాధికారులు సంయుక్తంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమం అవసరమైనవారందరు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, 104 సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

హైవేపై వరుస ప్రమాదాలు

విశాలాంధ్ర - ముమ్మిడివరం : ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని బొండాయి కోదుతుము వద్ద రొయ్యల లోడ్‌తో ఉన్న ఐసర్ వ్యాన్‌ను హైదరాబాద్ నుండి వస్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీ కొట్టింది. అదే సమయంలో వెనకనుంచి వస్తున్న మరో ప్రైవేట్ ట్రావెల్ బస్సు ప్రమాదం చూసిన బస్సు డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో పక్కనే ఉన్న పంట బోదిలోకి బస్సు దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో పలువురు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి.

GENERAL NOTICE

మహారాజశ్రీ ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టు : కాకినాడ

S.O.P. No. 5/2023

Between:
1) Smt. KILUMU MAHA LAKSHMI
2) Smt. BARIGEDA UMA MAHESWARI (Formerly Kum. Kilumu Uma Maheswari)
3) BARIGEDA SAGAR PRADEEP REDDY ...Petitioners

and

1) THE SUPERINTENDENT OF POST OFFICES, Kakinada Division, Kakinada.
2) BASAVA SYAMALA @ BASAVA UMA ...Respondents

పై నెంబరు పిటీషన్‌లో పిటీషనర్లు ముగ్గురు కలసి, 1వ పిటీషనర్‌కు భర్త, 2వ పిటీషనర్‌కు తండ్రి మరియు 3వ పిటీషనర్‌కు తాతగారైన (లేటు) శ్రీ కిలుము రామచంద్రారెడ్డి అనువారు కాకినాడ హెడ్ పోస్టాఫీసులో పోస్టల్ అసిస్టెంట్‌గా పనిచేయుచూ ది.03-10-2000 సం॥ తేదీన సర్వీసులో ఉండగా పరమపదించినారని, వారి మరణానంతరము తమకు రావలసిన డెత్ బెనిఫిట్స్, అనగా పెన్షన్, గ్రాట్యూటీ, లీవ్ శాలరీ, జి.పి.ఎఫ్., సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ గ్రూప్ ఇన్సూరెన్స్ స్కీం అమౌంట్, పోస్టల్ రిలీఫ్ ఫండ్ అమౌంట్ వగైరాల వసూలు నిమిత్తము, ప్రతివాదులు (రెస్పాండెంట్స్) అయిన మీరిద్దరు పై మహారాజశ్రీ కాకినాడ ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో సక్సెషన్ సర్టిఫికెట్ ఇప్పించవలసిందిగా పై నెంబరు ఓ.పి. దాఖలు చేసుకొనియున్నారు.

సదరు ఓ.పి. ప్రతివాదులు (రెస్పాండెంట్స్) అయిన మీ హాజరు నిమిత్తము **ది. 08-05-2023 సం॥** తేదీనాటికి వాయిదా వేయబడియున్నది.

కావున, పై నెంబరు పిటీషనులో ప్రతివాదులు (రెస్పాండెంట్స్) అయిన మీరిద్దరు పై నెంబరు పిటీషను వాయిదా తేదీ అయిన **ది.08-05-2023 సం॥ తేదీ ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట మీరు స్వయముగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని హాజరు అయి మీ అభ్యంతరములు తెలియపరచుకోవలెను. లేని యెడల ఎటువంటి అభ్యంతరములు లేవని నిర్ధారించి, మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

పై నెంబరు పిటీషనులో ప్రతివాదులు (రెస్పాండెంట్స్) అయిన మీరిద్దరు మాత్రమే కాకుండా, పై నెంబరు పిటీషనులో పిటీషనర్లు కోరిన ప్రకారము సక్సెషన్ సర్టిఫికెట్ జారీ చేయుటలో వేరెవరికైనా ఎట్టి అభ్యంతరములు ఉన్న యెడల పై నెంబరు పిటీషను వాయిదా తేదీ అయిన **ది. 08-05-2023 సం॥ తేదీ ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట మీరు స్వయముగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని హాజరు అయి మీ అభ్యంతరములు తెలియపరచుకోవలెను. లేని యెడల ఎటువంటి అభ్యంతరములు లేవని నిర్ధారించి, మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(పై కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము ఈ ప్రకటన జారీ చేయడమైనది)

పంతగడ అప్పారావు
కనికెళ్ళ మోహన శివ కుమార్
పిటీషనర్ల తరపు న్యాయవాదులు
కాకినాడ, చీడీలపొర, రామారావుపేట,
తేది:01-5-2023 కాకినాడ. సెల్: 70759 66002

ఫ్లెక్సీలు,బ్యానర్లు, హోర్డింగులను తొలగించండి

స్పందన అర్జీలో కలెక్టర్‌కు ఫిర్యాదు

విశాలాంధ్ర -కైకలూరు : కైకలూరు,మండవల్లి,ముదినేపల్లి, కలిదిండి మండ లాల్లో రహదారుల వెంట కుప్పలు తెప్పలుగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు,బ్యానర్లు, హోర్డింగులను వెంటనే తొలగించి, వారిపై వెంటనే చట్టపరమైన చర్య లు తీసుకోవాలని(సిఎన్ఆర్ గార్డెన్లో సోమవారం జరిగిన స్పందన కార్య క్రమంలో ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ కు ప్రజాస్వా మ్య పరిరక్షణ ఐక్యవేదిక ఏలూరు జిల్లా కన్వీనర్ ఎల్. ఎస్.భాస్కరరావు అర్జీ ఇచ్చి విజ్ఞప్తిచేశారు. ఈ సంద ర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ నూతన సంవత్స రం,సంక్రాంతి పండుగ, క్రిస్టమస్, తదితర పండగల కు,వివిధ కార్యక్రమాల నిర్వహణ నిమిత్తం,వివిధ రాజకీయపార్టీల నాయకులు,వ్యాపారస్తులు, ప్రజలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను,నెలల తరబడి తొలగించ టం లేదన్నారు.ముఖ్యంగా కైకలూరులో ఏలూరు రోడ్డు నుండి జాన్ పేటవరకు అడుగడుగున ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను సంబంధిత అధికారులు తొలగించకపోవడం దారుణ మన్నారు. ఈదురు గాలులకు ప్రయాణికుల పైపడి గాయపడు తున్నారని, బ్యానర్ల ఏర్పాటువల్ల వివాదాలు, ఘర్ష ణలు జరుగు తున్నాయని, అధికారులు వెంటనే వీటిని తొలగించి ప్రజా రక్షణ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అర్జీ పై సంతకం చేసిన వారిలో టి.అప్పారావు, కె.మా ర్కురాజు కే.సూర్యరావు తదితరులు ఉన్నారు.

వైభవంగా శ్రీవారి ధ్వజారోహణ

విశాలాంధ్ర - ద్వారకాతిరుమల : ద్వారకాతిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి వైశాఖమాస తిరుకళ్యాణమహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. సోమవారం ధ్వజారోహణ కార్యక్రమం జరిగింది. ధ్వజారోహణం అంటే జరిగబోయే శ్రీవారి కళ్యాణమహోత్సవానికి సర్వదేవతలను ఆహ్వానించే కార్యక్రమం. ముందుగా శ్రీవారి ఆలయానికి ముందున్న ధ్వజస్థంభానికి ప్రత్యేక పూజలు చేసి ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం హంసవాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

మండవల్లి హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర-మండవల్లి: మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూలులో 2006నుండి 2010 వరకు ఆరవ తరగతినుండి పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం మండవల్లి హైస్కూలులో ఉత్సాహభరితంగా జరిగింది. స్నేహితు లందరు ఒకేచోట చేరి కుశల ప్రశ్నలు వేసుకుని నాటి తీపి జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు. నాటి ఉపాధ్యాయులను సన్మానించుకుని వారి ఆశీస్సులు అందుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థులతో పాటు హైస్కూలు హెచ్ఎం.జి.వెంకటేశ్వరరావు,సర్పంచ్ మెండా ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

ఎండల్లో వర్షాలు

విశాలాంధ్ర - లింగపాలెం : లింగపాలెం మండలంలో ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు ఎడతెరిపిలేకుండా వర్షం పడింది. దాదాపు ఆరు దుక్కులు వర్షపాతం నమోదైంది. వర్షంతో వాతావరణం చల్లబడింది. ఎండల్లో కురిసిన వర్షంతో ప్రజలు చల్లదనంతో ఉపశమనం పొందారు. భారీగా వర్షం పడటంతో దాళ్వా వరి కోతలకు ఆటంకం ఏర్పడిందని రైతులు తెలిపారు. అధిక వర్షం వల్ల మెట్ట ప్రాంతానికి ప్రయోజనం కలిగిందని ప్రజలు అంటున్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర - లింగపాలెం : రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి అక్రమ వ్యాపారం చేస్తున్న ధర్మాజీగూడెంలోని కర్పూరం పురుషోత్తాన్ని విజిలెన్స్ అధికారులు సోమవారం పట్టుకున్నారు. ఇతని వద్ద నుంచి 1250 కిలోల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడిలో విజిలెన్స్ ఎస్ఐ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు. పట్టుకున్న బియ్యాన్ని సివిల్ సప్లయి గోదాముకు తరలించారు. పట్టుబడిన వ్యక్తిపై కేసు నమోదు చేశారు. దాడి వివరాలను సివిల్ సప్లయి డిప్యూటీ తహశీల్దార్ షేక్ జరీనా వెల్లడించారు.

విందు, సన్మానాలను బహిష్కరించిన మున్సిపల్ కార్మికులు

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: మేడే సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్ ఆధ్వర్యంలో స్థానిక ఆలపాటి గంగా భవానీ కళ్యాణ మండపంలో మున్సిపల్ కార్మికులకు ఏర్పాటు చేసిన సన్మాన,భోజన కార్యక్రమాన్ని పట్టణంలోని మున్సిపల్ కార్మికులు బహిష్కరించారు.తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ లు ఏఐటియుసి,సీఐటీయూల ఆధ్వర్యంలో ఇటీవల మున్సిపల్ కమీషనర్ కు వినతి పత్రం సమర్పించామని తమ సమస్యలు పరిష్కారం చేయకుండా చేసే సన్మానాలు తమకు అవసరం లేదని తేల్చి చెప్పారు. స్థానిక సీపీఐ కార్యాలయం వద్ద కార్మికులు స్వయంగా యూనియన్ తరపున భోజన ఏర్పాట్లు చేసుకున్నారు.ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసి) అధ్యక్ష,కార్యదర్శులు కొత్తూరి నాగేశ్వర రావు, కునపాముల విఘ్నేష్, సీఐటీయూ అధ్యక్ష,కార్యదర్శులు బర్రె బాలరాజు,గౌన్నూరి లక్ష్మణరావు ఒక ప్రకటనలో తెలిపారు. మే 10 వ తేదీ లోగా తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయకపోతే మే 10 వ తేదీ నుండి దశల వారీగా ఉద్యమం చేపడతామని ముందు గానే కమీషనర్ కు వినతి పత్రం ద్వారా తెలియచేశామని పేర్కొన్నారు.

సంచుల కోసం రైతుల ధర్నా

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు మండలం కైకరం లో రైతులకు ధాన్యం నింపేందుకు సంచుల కోసం సొసైటీ సేల్స్ పాయింట్ వద్ద సోమవారం ఆందోళన ధర్నా నిర్వహించారు. ఈ గ్రామంలో పండిన పంటకు 3,59,000 సంచులు కావాల్సి ఉంది .ఇంత వరకు 1,50,000 సంచులు మాత్రమే ప్రభుత్వం నుంచి ఇచ్చారు . మిగతా సంచులు కోసం రైతులు ఎగబడ్డారు. అసలే వాతావరణ బాగకపోవడం వర్షాలు కారణంగా ధాన్యం రాశు లు నీళ్లలో మునిగిపోయాయని సంచులు కావాలని గొడవ చేశారు.

రైతులకు వ్యవసాయ అధికారి సూచనలు

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం మండలంలో సుమారు 70% కోతలు పూర్తి అయ్యాయని ఇందులో 8,430 టన్నుల ధాన్యాన్ని మిల్లులకు తరలించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి యర్రం శెట్టి వెంకట సత్యనారాయణ ప్రసాద్ తెలిపారు. సోమవారం రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మిగతా ధాన్యం రాశులుగా గాని లేదా సంచుల్లో గాని ఉంటే ఏదైతే రాశులుగా ఉన్నదో ఆ ధాన్యాన్ని బరఖాలతో కప్పి ఉంచాలని, ఒకవేళ ఈ వర్షాలకు కింద నుంచి నీరు వెళ్లి తడిస్తే అటువంటి పరిస్థితుల్లో రైతులు ఐదు శాతం ఉప్పు ద్రావణాన్ని చల్లినట్లయితే మొలక రాకుండా నివారించి ధాన్యాన్ని కాపాడవచ్చునని అన్నారు.అలాగే గాలికి ఎక్కడైనా వరిచేలు నేలకొరిగినట్లయితే వాటిని జడలు కట్టుకోవాలని చెప్పి ఆయన తెలిపారు.

ఏలూరు స్పందనలో 59 అర్జీల స్వీకరణ

విశాలాంధ్ర-ఏలూరు: స్పందనలో వివిధ సమస్యల పరిష్కారం కోసం అందిన అర్జీలను సంతృప్తికరంగా, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా రెవిన్యూ అధికారి ఎవిఎస్ఎస్ మూర్తి అధికారులను ఆదేశించారు. కైకలూరు లో సోమవారం జిల్లా స్థాయి స్పందన కార్యక్రమం నిర్వహించడం అయినప్పటికీ ప్రజలు ఎటువంటి ఇబ్బంది పడకూడదని జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఏలూరు గోదావరి సమావేశ మందిరంలో స్పందన కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సత్యనారాయణ లతో కలిసి జిల్లా రెవెన్యూ అధికారి ఎవిఎస్ఎస్ మూర్తి ప్రజల నుంచి స్పందన అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ ఎవిఎస్ఎస్ మూర్తి మాట్లాడుతూ సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 59అర్జీలు అందాయన్నారు. స్పందన అర్జీల పరిష్కార తీరును క్షుణంగా పరిశీలించి అర్జీదారుడు సంతృప్తి చెందేలా ఉండాలన్నారు. వివిధ శాఖల జిల్లా అధికారుల వారి ప్రతినిధులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలి

విశాలాంధ్ర -భీమవరం : అర్జీల పరిష్కారంలో అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్. రామ్ సుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయ స్పందన సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి తమ సమస్యలు పరిష్కారానికి వచ్చిన ప్రజల నుంచి జిల్లా జాయింటు కలెక్టరు ఎస్ రామ సుందర్ రెడ్డి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను పరిశీలించి అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా నిర్ణీత గడువులోగా పరిష్క రించాలని జిల్లా, మండల స్థాయి అధికారులు చర్యలు తీసుకోవా లన్నారు. స్పందనలో అందిన అర్జీలను రీఓపెన్ కాకుండా స్పష్టతతో పరిష్కరించాలని జిల్లా జాయింటు కలెక్టరు అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలలో భూసమస్యలు,రేషన్ కార్డులు ,పింఛన్లు, హౌసింగ్, భూమి తగాదాలు,వ్యక్తిగత సమస్యలు,మా భూములకు కొలతలు కొలిపించండి తది తర సమస్యల పై వినతులు అందాయి. స్పందన కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.కృష్ణ వేణి, జిల్లా పంచాయతీ అధికారి జి వి మల్లిఖార్జున రావు, జిఎస్ డబ్ల్యూఓ కె.సి.హెచ్ అప్పారావు , డి యస్ పి బి.శ్రీనాథ్ లు పాల్గొని ప్రజల నుంచి 72 అర్జీలు స్వీకరించారు.

కైకలూరు నియోజకవర్గ జిల్లాస్థాయి స్పందనలో 273 అర్జీల స్వీకరణ

విశాలాంధ్ర-ఏలూరు: రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ పరిపాలనాపరమైన శాఖల సమస్యలపై ప్రజలకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు. సోమవారం కైకలూరు నియోజకవర్గ పరిధిలో ఏలూరు రోడ్డులో ఉన్న సిఎన్ఆర్ గార్డెన్ కళ్యాణ మండపంలో నియోజకవర్గ జిల్లాస్థాయి అధికారులతో స్పందన కార్యక్రమం కైకలూరు ప్రధాన మండల కేంద్రంలో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ , జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, జెడ్పి సిఇఓ రవికుమార్, డిఆర్ డిఏ పిడి విజయరాజు, ఆర్డిఓ కె. పెంచల కిషోర్, డిఎఫ్ఓ(టెరిటోరియల్) రవీంద్రనాద్ దామాతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ స్పందనలో కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఈ స్పందన కార్యక్రమంలో ఎన్ హెచ్ 165 రహదారికి సంబంధించిన నష్టపరిహారంపై ఎక్కువ అర్జీలు వచ్చినట్లు తెలిపారు. స్పందన కార్యక్రమానికి 273 అర్జీలు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. స్పందన కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సప్లిమెంటరీ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి

విశాలాంధ్ర-భీమవరం: ఇంటర్మీడియట్ తప్పిన విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలలో ఉత్తీర్ణులు కావడానికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి సంబంధిత ప్రిన్సిపాల్స్‌ను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆర్ ఐ ఓ, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ తో సమావేశమై ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో తప్పిన విద్యార్థులకు అవగాహన కల్పించి ఆయా సబ్జెక్టులపై ప్రత్యేక తరగతులను నిర్వహించాలని ఆదేశించారు. సప్లిమెంటరీ పరీక్షల్లో వారు ఉత్తీర్ణత చెందడానికి మోడల్ పేపర్లను అందజేయడం, చదివినది రాయించడం తదితర ప్రత్యేక చర్యలు తీసుకొని ఉత్తీర్ణతకు దోహదపడాలన్నారు. ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ విద్య ఆర్ ఐ ఓ కె.చంద్రశేఖర్ బాబు, డిఐఈఓ కె.వి సత్యనారాయణ, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కె.శోభారాణి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన జీవన విధానంతో ఊపిరితిత్తుల వ్యాధులు దూరం

విశాలాంధ్ర - కాకినాడ : ఆరోగ్యకరమైన జీవిత విధానాలతో ఊపిరితిత్తుల వ్యాధులకు దూరంగా ఉండవచ్చునని ప్రముఖ ఊపిరితిత్తుల వ్యాధుల నిపుణులు, విశ్రాంత వైద్య విద్య సంచాలకులు డాక్టర్ ఎం. రాఘవేంద్రరావు పేర్కొన్నారు. ప్రపంచ ఆస్తమా దినోత్సవం సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉబ్బసాన్ని అదుపు చేసుకోవడానికి కంట్రోలర్ థెరపీ ప్రాముఖ్యత వహిస్తుందన్నారు. ఊపిరితిత్తి అత్యంత సున్నితమైన మరియు దుర్బలమైన అవయవాలలో ఒకటి. పలు రకాల వ్యాధులకు కారణమవుతుందన్నారు. ఉబ్బసం (ఆస్తమా) గాలి పీల్చుకోవడంలో ఇబ్బందులను కలిగిస్తుందన్నారు. తీవ్రమైన కేసులలో ఇది ప్రాణాంతకమైనది కూడానని ప్రపంచ వ్యాప్తంగా 339 మిలియన్ ప్రజలు ఉబ్బసంతో బాధపడుతున్నారని తెలిపారు. ఈ సంఖ్య పెరిగిపోడం ఆందోళన కలిగిస్తోందన్నారు. మరణాలకు దారితీయడానికి కారణం సరైన ఇన్హేలర్ టెక్నిక్ లేకపోవడమేనన్నారు. సక్రమమైన మందుల వాడకం క్రమబద్ధంగా పరీక్షలు చేయించుకోవడం ఉబ్బసాన్ని ప్రభావవంతంగా నియంత్రించుకోవచ్చు నన్నారు. వరల్డ్ ఆస్తమా డే 2023 ద్వారా ఉబ్బసపు లక్షణాలు, రోగనిర్ధారణ మరియు చికిత్స పద్ధతులు గురించి అవగాహనను అధికం చేద్దామని అన్నారు. ఉబ్బసాన్ని తీవ్రమైన విషయంగా పరిగమించాలని మరియు లక్షణాలు వేటినైనా వారు అనుభవిస్తే వైద్య సంరక్షణ తీసుకోవాలని డాక్టర్ రాఘవేంద్రరావు కోరారు. కార్యక్రమంలో త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షాలతో రైతన్న కుదేలు

విశాలాంధ్ర - అనపర్తి : అకాల వర్షాలతో ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతన్నకు కష్టాలు, కన్నీళ్లు తప్పడం లేదు. ఎండాకాలం కావడంతో పంటకి ఎటువంటి నష్టం ఉండదు త్వరలోనే పంట చేతికొస్తుందని ఆశగా ఎదురుచూస్తున్న వరి పండించిన రైతన్న అకాల వర్షాలతో తీరని నష్టం వాటిల్లడంతో తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారు. ఇప్పటికే భారీ పెట్టుబడి పెట్టడంతో పంట చేతికందుతుందనుకున్న సమయంలో మండలంలో సోమవారం కూడా భారీగా వర్షం కురవడంతో రైతుల ఆశలపై నీళ్లు చల్లినట్టు అయ్యిందని రైతన్న ఆందోళనకు గురవుతున్నారు. ఎన్ని రోజులు వర్షం కురుస్తుంది, ఎప్పుడు ధాన్యం ఆరబెట్టుకోవాలి, ధాన్యానికి మద్దతు ధర లభిస్తుందా లేదా అనే ప్రశ్నలతో ఏమి చేయాలో పాల్పోని పరిస్థితుల్లో రైతన్నలు కుదేలవుతున్నారు..ఎప్పుడు తొలకరిలో మాత్రమే వర్షాలతో ఇబ్బందులు ఎదుర్కొనే రైతన్న ఈసారి దాళ్వా లో కూడా ఈ అకాల వర్షాలతో నష్టపోతున్నామని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

భీమవరంలో ఆర్టీసీ ఈయూ వేడుకలు

విశాలాంధ్ర-భీమవరం : ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకల్లో ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి ఎస్.వి.రావు అరుణ పతాకాన్ని ఆవిష్కరించి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎ.పి.ప్రజా నాట్య మండలి పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి మల్లుల సీతారామ ప్రసాద్, భీమవరం డిపో అధ్యక్షులు ఆర్.వి.రాజు,జోనల్ కమిటీ మెంబర్ బి.అరుణ, కె.వి.రావు, టి.వి.ఎస్.ఎన్.రాజు, పి.హనుమాన్, సి.పి.ఐ,ప్రజా నాట్యమండలి, ఎఐటీయూసి నాయకులు పాల్గొన్నారు.

టి నరసాపురంలో :మండలంలో సిపిఐ ఆధ్వర్యంలో మే డే వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. బంధం చర్లలో గుడుమూరి పాపారావు, మక్కినవారిగూడెం లో మల్లెల సత్యనారాయణ, గంగినీడుపాలెంలో భవననిర్మాణ కార్మికులు అరుణ పతాక లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సమితి సభ్యులు బి. యన్. సాగర్ కార్యక్రమాల నుద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వీరంకి వెంకట్రావు, గుడుమూరి పాపారావు ,కొండముచ్చు శ్రీ నివాస రావు కాళహస్తి సుబ్బారావు, మట్టా రామారావు, పాలగాని సత్యనారాయణ, బై గాని ఏకాంబరం, తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు ఆశ్రమం ఆసుపత్రిలో :మే డే సందర్భంగా అల్లూరి సీతారామరాజు అకాడమీ ఆశ్రం మెడికల్ కాలేజీ, ఆసుపత్రి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో 137వ మే డే వేడుకలు జరిగాయి. కే కృష్ణమా చార్యులు పతాకా విష్కరణ చేశారు. ఈ సందర్భంగా కృష్ణమాచార్యులు మాట్లాడుతూ ఎన్నో త్యాగాల ఫలితంగా 8 గంటల పని విధానం అమలులోకి వచ్చిందన్నారు. నిరంతరం ఉద్యోగ కార్మిక శ్రేయస్సు ఎర్రజెండా లక్ష్యం అన్నారు. యూనియన్ కార్యదర్శి అప్పారావు మాట్లాడుతూ హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. యూనియన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి సురేష్ కుమార్ మాట్లాడుతూ కనీస వేతనాలు కోసం పోరాటాలు చేయాలన్నారు. 5 సంవత్సరాలు పనిచేసిన సిబ్బందికి క్రమబద్ధీకరణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, కె ఆది నరేష్, డేవిడ్, ఆర్ శ్రీనివాసరావు, అజిత్, కే విజయ్ కుమార్ లు నాయకత్వం వహించారు.

రైతులను ఆదుకోండి మహాప్రభో!

విశాలాంధ్ర - ఆలమూరు : రైతే రాజు, రైతే దేశానికి వెన్నెముక అనే మాటలు వినడానికి ఎంత బాగుంటాయో రైతులు పరిస్థితి అంత దయనీయంగా, అగమ్యగోచరంగా ఉందని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పినపళ్ళ గ్రామ సర్పంచ్ సంగీత సుభాష్ అన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం పినపళ్ళ గ్రామంలో కళ్ళల్లో తడిసిన ధాన్యాన్ని సుభాష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రభుత్వం రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రచార ఆర్భాటమే కానీ వాస్తవానికి ఈ కేంద్రాలు పనితీరు మొక్కుబడిగా ఉండటంతో రైతులకు వీటివలన ఒనగూరింది ఏమీలేదన్నారు. ప్రభుత్వం తక్షణమే బొండాలు ధాన్యంకు కూడా మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వం వారే సేకరించాలని తడిసిన ధాన్యంను కూడా కటింగ్ లేకుండా మద్దతు ధరకే మిల్లర్లు త్వరితగతిన సేకరించేందుకు కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఈ గాలివానలకు నష్టపోయిన అరటి బొప్పాయి వగైరా తోటలకు తక్షణమే పంటనష్టం నమోదు చేసి పరిహారం చెల్లించాలని జనసేన పార్టీ తరపున సంగీత డిమాండ్ చేశారు. ఈ, కార్యక్రమంలో ఎంపీటీసీ పెద్దిరెడ్డి పట్టాభి, జనసేన పార్టీ అధ్యక్షుడు నామాల సుబ్బారావు, చోడిశెట్టి సత్యనారాయణ, కొనగళ్ళ శ్రీను, కొనగళ్ళ ధనరాజ్ నాయుడు, ఆళ్ళ జయరామ్, కాకి ఆదినారాయణ, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

సీఎం రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు

విశాలాంధ్ర - జగ్గంపేట : కార్మిక, శ్రామిక, కర్షకుల ఓట్లతో గద్దెనెక్కిన సిఎం జగన్ కార్మికులను విస్మరించారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో కార్మిక వ్యవస్థ అస్తవ్యస్తమైందన్నారు. మైనింగ్ మాఫియాలో నూతన విధానం తీసుకొచ్చి ప్రైవేట్ వ్యక్తులు ప్రభుత్వం అనుమతితో దోచుకుంటున్నారన్నారు. రైతులను విస్మరించి వారికి వ్యవసాయ యాంత్రీకరణలు ఎక్కడ ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. బిసి నాయకులపై దాడులు పెరిగిపోయాయని, కక్ష సాధింపు చర్యల్లో భాగంగా అదిరెడ్డి అప్పారావు చిట్ ఫండ్ కంపెనీ దాడులు చేశారన్నారు. ఎవ్వరూ ఫిర్యాదు చేయకున్నా అరెస్ట్‌లు చేయటం దారుణమన్నారు. జగన్ పాలన నరకాసుర పాలనగా అభివర్ణించారు. ఈ సమావేశంలో భద్రం, కొత్త కొండబాబు పాల్గొన్నారు.

చాగల్లులో భారీ వర్షం

విశాలాంధ్ర - చాగల్లు : చాగల్లు మండలంలో సోమవారం ఉదయం భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో జనజీవనం స్తంభించిపోయింది. పంట పొలాల్లో రైతులు వరి ధాన్యాన్ని భద్రం చేసుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మామిడి పళ్ళు రాలిపోవ డంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. అకాల వర్షానికి నష్టపోయిన రైతులకు ప్రభుత్వ సాయం అందించాలని అన్నదాతలు వేడుకుంటున్నారు. మండలంలో సోమవారం మధ్యాహ్నం నాటికి 32.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయ్యిందని మండల తహసీల్దార్ కే రాజ్యలక్ష్మి తెలిపారు.

ఘనంగా మేడే వేడుకలు

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: ప్రపంచ కార్మికుల దినోత్సవ సందర్భంగా కొయ్యలగూడెం పట్టణంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ముఠా కార్మికులు మే డే ను ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూసీ నాయకులు వెలగల రామారావు పార్టీ జెండాను ఎగరవేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జె. శ్రీనివాసరావు ,మట్ట రామకృష్ణ, వెలగల నాని, ఎస్ గిరి, అయినపర్తి మహేష్, రాంబాబు ,గోపాలం, తదితరులు పాల్గొన్నారు.

పోలవరంలో : చట్ట సభలలో కమ్యునిస్టుల ప్రాతినిధ్యం పెరగవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని,అందుకు కార్యకర్తలందరు పార్టీ అభివృద్ధికి కృషి చేయ్యాలని పోలవరం మండల సిపిఐ కార్యదర్శి జల్లేపల్లి వెంకట నరసింహారావు (జె.వి)పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా పోలవరం పంచాయతీ కార్యాలయం ముందు గల స్థూపం వద్ద సి.పి.ఐ. జెండాను ఆయన ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి జల్లేపల్లి వేణుగోపాలకృష్ణ, మండల సహాయ కార్యదర్శి తిరుమలశెట్టి రవికుమార్, జల్లేపల్లి నాగేశ్వరరావు, జలేపల్లి బాబు, కలదిండి సూరిబాబు, మర్రి వెంకటలక్ష్మి, పి.కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎర్రంపేటలో : ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే పార్టీ సిపిఐ అని ఎర్రం పేట గ్రామ సిపిఐ సీనియర్ నాయకులు దుగ్గిరాల నారాయణరావు పేర్కొన్నారు. కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా ఎర్రంపేట గ్రామంలో దుగ్గిరాల నారాయణరావు ఇంటి వద్ద సిపిఐ జెండాను ఎగరవేసి, పార్టీ నినాదాలను పలికారు. ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ కష్టజీవుల ఆశాజ్యోతి, పేద, బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నతి కోసం సిపిఐ నిరంతరం పోరాటాలు కొన సాగిస్తుందన్నారు. కార్మికుల శ్రమయే ఎర్రజెండా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందమూరి వెంకటేశ్వర రావు ,నిమ్మగడ్డ తారక రామారావు, పొల్పో సూర్యచంద్ర రావు గ్రామ సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

పాలకొల్లులో :పాలకొల్లు పట్టణంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సిపిఐ రాష్ట్ర నాయకులు నెక్కంటి సుబ్బారావు సారథ్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పాలకొల్లు పట్టణ అధ్యక్షుడు ధనాల శ్రీను, ఆకుల అప్పారావు ధనాల ఏడుకొండలు, అల్లం దుర్గారావు, రౌతు రాము, నీలాపు శ్రీను, మల్లారావు, ఆకుల శ్రీను పెద్ద సంఖ్యలో మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

ఆచంటలో: ఆచంట మండలం శేషమ్మచెరువు గ్రామంలో సీపీఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మేడే నిర్వహించారు. సీపీఐ స్థూపం వద్ద సీపీఐ ఆచంట మండల కార్యదర్శి వేంద్ర నాగరాజు సీపీఐ పతాకాన్ని ఆవిష్కరించారు.

పెనుమంట్రలో:మార్టేరులో ఏపీ సీడ్స్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే నిర్వహించారు. ఎఐటి యుసి పతాకాన్ని ఎఐటియుసి నాయకులు జక్కంశెట్టి నాగేశ్వరరావు ఆవిష్కరించారు.

జీలుగుమిల్లిలో: నరేంద్ర మోడీ కార్మికుల చట్టాలను అమలు చేయడంలో విఫలమయ్యారని జీలుగుమిల్లి సిపిఐ మండల కార్యదర్శి కొప్పుల నాగరాజు అన్నారు. కనకాపురం కామయ్యపాలెం గ్రామాలలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సలీం ఓర్సు శ్రీను వీరంకి వెంకటేశ్వరరావు దుర్గారావు తదితర నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వీరవాసరంలో: మేడే స్ఫూర్తితో కార్మిక, కర్షక ఐక్యతతో హక్కుల కోసం ఉద్యమించాలని నాయకులు పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మిక సంఘం, వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వీరవాసరం లో ప్రపంచ కార్మిక దినోత్సవ మేడే వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పుర వీధుల గుండా ఎర్ర జెండాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల హక్కుల దీక్షా దినం మే డే స్ఫూర్తితో కార్మిక కర్షక ఐక్యతతో హక్కుల కోసం పోరాడాలని, మరిన్ని పోరాటాలకు కార్మికులు నడుం బిగించాలని, కార్మిక కర్షక సమస్యలపై ఉద్యమించాలన్నారు. కార్యక్రమాల్లో పలు కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కైకలూరులో : కైకలూరు లో మేడే సందర్భంగా ది. కైకలూరు పట్టణ శ్రీ శ్యామల ముఠా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక కోరుకొల్లు రోడ్ లో యూనియన్ కార్యాలయం వద్ద జరుగుతున్న ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమెల్యే దూలం నాగేశ్వరరావు, శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి కార్మిక సోదరులు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించటానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని,వారికి ఎల్లప్పుడు అండగా ఉంటా నని అన్నారు. ఉన్నతమైన స్థాయికి చేరేవిధంగా ప్రతి ఒక్క కార్మికుడు ప్రయత్నం చెయ్యాలని ఆ దిశ నడవాలని సూచించారు.అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న మన జగనన్నను మీరందరు ఆశీర్వదించాలని కైకలూరు నియోజకవర్గ ప్రజలందరికి ప్రపంచ కార్మికుల దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతున్నానని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు అన్నారు . శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి కార్మికుని కష్టం మాకు తెలుసునని మేము కింద నుంచి పైకి వచ్చిన వాళ్ళమే అని ప్రతిఒక్కరు అన్న చెప్పిన విధంగా నడుచుకుని మీ పిల్లలకు మంచి భవిష్యత్తు అందించాలని తెలియచేసి మే డే శుభాకాంక్షలు తెలియచేశారు.అనంతరం కోరుకొల్లు రోడ్ యూనియన్ ఆఫీస్ నుంచి ర్యాలీగా బయలుదేరి కైకలూరు లో గల వివిధ ప్రదేశాలలో జెండా ఆవిష్కరణలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడివి వెంకట కృష్ణ మోహన్, మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు చెరుకువాడ బలరామరాజు, సర్పంచ్ దానం మేరి నవరత్న కుమారి, పెంచికలమర్రు సర్పంచ్ జయమంగళ కాసులు, తోట మహేష్, కైకలూరు పట్టణ శ్యామల ముఠా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గుర్రం శ్యామ్ కుమార్, ముఠా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కలిదిండిలో: మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం తమ హక్కుల కై పోరాడాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శేషపు మహంకాళి రావు అన్నారు. సోమవారం కలిదిండి మార్కెట్ యార్డ్ నుంచి సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహిం చారు. సెంటర్ లో జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపద సృష్టికర్తలైన కార్మికులపై భారాలు వేస్తూ, పెట్టుబడిదారులకు ప్రభుత్వాలు సంపదను దోచిపెడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వీరవల్లి భాస్కరరావు, జక్కం శెట్టి. మేనక లక్ష్మి, బండి పుష్ప, జక్కుల మహేష్, కుడిపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం: తాడేపల్లిగూడెంను విద్యా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తాను చేసిన కృషికి తోడుగా విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు.తాడేపల్లిగూడెం నిట్ కళాశాలకు ఎదురుగా నూతనంగా నిర్మించిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రారంభోత్సవానికి సోమవారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ ప్రశాంతి సంయుక్తంగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ రూ.7.65 కోట్ల వ్యయంతో నిర్మించుకున్న పాలిటెక్నిక్ భవనాన్ని నా చేతుల మీదగా ప్రారంభించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.